ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి కృషి

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

● గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, జూన్ 16 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ ఫిర్యాదులను సత్వర పరిష్కారానికి చర్యలు తీసు కోహాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్ట రేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన బాధి తులు తమ సమస్యలు చెప్పుకోవ డానికి కలెక్టరేట్‌కు రాగా కలెక్టర్ సంతోష్ నేరుగా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. ప్రజావాణికి 55 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా విచారణ చేసి వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు పంపుతామని చెప్పారు. భూ సంబంధమైనా ఫిర్యాదులు అందినట్లు కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతివిద్యార్థి లక్ష్యాలను ఎంచుకోవాలి

విద్యార్థినికి మెమంటో అందజేస్తున్న కమాండెంట్ జయరాజు

● కమాండెంట్ జయరాజు

ఎర్రవల్లి చౌరస్తా, జూన్ 16 : ప్రతివిద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాకారం చేసుకోవాలని పదోప టాలం కమాండెంట్ జయరాజు తెలిపారు. సోమవారం రోజు పదోప టాలంలోని సాయుధ చైతన్య పాఠశాలలో కమాం డెంట్ జయరాజు ఆధ్వర్యంలో చిల్డ్రన్స్‌బ్యాక్‌టు స్కూల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅ తిథిగా ఎంఈవో అమీర్‌పాషా హాజరయ్యారు. కార్యక్రమంలో కమాం డెంట్ జయరాజు ఎంఈవో కలిసి చిన్నారులను, విద్యార్థులను పాఠశాలకు ఆహ్వానించారు. అనంతరం కమాండెంట్, ఎంఈ వోతో కలిసి పదోతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబ్చిన విద్యార్థులకు, ఉత్తమ ప్రతిభ కనబ్చిన ఉపాధ్యాయులకు మెమంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ పాణి, శ్రీనివాస్, హెచ్ఎం షాషావలి, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, ఏఆర్ఎస్సైలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దవాఖానలో కాన్పులు సంఖ్య పెంచాలి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

● ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సిద్ధప్ప

గద్వాల టౌన్, జూన్ 16 : ప్రభుత్వ దవాఖానలో కాన్పులు సంఖ్య పెంచాలని, కర్నూలు దవాఖానకు రెఫర్ చేయొద్దని ఇన్‌చార్జి డీఎం హెచ్‌వో డాక్టర్ సిద్ధప్ప సూచించారు. జిల్లా జనరల్ దవాఖాన వైద్యాధికారులతో సోమవారం ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యవసరమైతే మహబూబ్‌నగర్ దవా ఖానకు రోగులను పంపాలని చెప్పారు. రోగులతో మంచిగా నడుచుకోవాలన్నారు. గర్భిణులకు త్వరగా చికిత్స అందించాలన్నారు. ప్రమావేశంలో సూపరింటెండెంట్ ఇందిర, డాక్టర్లు తన్వీర్ రిజ్వాన, ప్రసూనరాణి తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్ఎస్‌పై అవగాహన కల్పించాలి

ప్రజలందరికీ ఓఆర్ఎస్ వాడకంపై అవగాహన కల్పించాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ చెప్పారు. జిల్లా జనరల్ దవ ఖానలో స్టాఫ్ డయేరియా కార్యాపెయిన్‌ను ఆయన ప్రారం భించారు. కార్యక్రమంలో డాక్టర్లు తన్వీర్ రిజ్వానా, ప్రసూనరాణి, చైతన్య జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో విద్యార్థులకు అక్షరాభ్యాసం

వెల్టూర్‌లో అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న టీచర్లు

పెద్దమందడి, జూన్ 16 : మండలంలోని వెల్టూరు గ్రామ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు సోమవారం అక్షరా భ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రద్ధగా చదవాలి

ధరూరు, జూన్ 16 : విద్యార్థులు శ్రద్ధగా చదివి ప్రయోజకులవ్వాలని ఎంఈవో రవీంద్ర బాబు అన్నారు. సోమవారం మండలంలోని మార్లబీడు, ఓబులోనిపల్లి, బూరెడ్డిపల్లి గ్రామాల్లో విద్యార్థులకు ఏక రూపదుస్తులు, పాఠ్య పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం విజయ్, శివ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

SHRIRAM Finance వాహనములు అమ్మబడును

S.No.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	AP22Y-7621	MAHINDRA BOLERO MAXI TRUCK	2012

పై వాహనము తేది : 17-06-2025 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
H.No.1-5-41, 2nd Floor, Newtown, Mahabubnagar, Telangana. Megha reddy V, Cell: 9908136553

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, BAIGANPALLY SHAHANA MERAJ, W/o MOHAMMAD SALAUDDIN, R/o : 5-129, Habeeb Medical Store, Burhan Gadda, Makthal, Narayanpet - 509208, Changed My Name As SHAHANA MERAJ
NT-MBNR

CHANGE OF NAME
★ I, MOHAMMED KHAJA MOINUDDIN S/o MOHAMMAD ALI.R/o : 5-129, Habeeb Medical Store, Burhan Gadda, Makthal, Narayanpet - 509208, Changed My Name As KHAJA MOINUDDIN
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి

● వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తిలో కలెక్టర్ ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, అదనపు కలెక్టర్లు

వనపర్తి టౌన్, జూన్ 16 : ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్‌సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ,అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ , ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదారులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 90 ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ చెప్పారు. అదే విధంగా ఎమ్మెల్యే సైతం ఫిర్యాదులు స్వీకరించి ప్రజల ఫిర్యాదులను సాధ్య మైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సన్నరకం వడ్లుమాత్రమే పండించాలి

వనపర్తి టౌన్, జూన్ 16 : ఖరీఫ్‌లో వరి పండించే రైతులు సన్నరకం వడ్లు మాత్రమే పండించే విధంగా రైతునే స్తం కార్యక్రమం ద్వారా రైతులకు వివరించాలని కలెక్టర్ ఆదర్శ్‌సురభి అన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పౌరసర ఫూల శాఖ , పీడీ డీఆర్‌డీవో మార్కెటింగ్ కో-ఆపరేటివ్ అధికారులతో వరి కొనుగోలుపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మును పెన్నడు లేని విధంగా ఈ యాసంగిలో ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాలోనే గరిష్ఠంగా 2,77,461 మెట్రిక్ టన్నుల ధాన్యం కొను గోలు చేయడం గొప్పవిషయమని, ఇందులో పాలుపం చుకున్న అధికారులు, కొను గోలు కేంద్రాల నిర్వా హకులు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లను ప్రతిఒక్కరిని కలెక్టర్ అభినందించారు. ఈ సారి కొనుగోలు విషయంలో ఎదురైన సమస్యలను రాబోయే రోజుల్లో పునరావృతం కాకుండా ఇప్పటినుంచే వచ్చ సీజన్‌కు శిక్షణలు ఇచ్చి సమాయత్తం కావాలని ఆదేశించారు ఈ యాసంగిలో 43,319 మంది రైతుల నుంచి 2,77,461 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని, ఇందుకుగానూ రూ.554కోట్లు రైతుల ఖాతాలో డబ్బులు జమచేయడం జరి గిందన్నారు. 2023-24 తో పాటు యాసంగి ధాన్యం మిల్లింగ్ చేసి ఎఫ్‌సీఐకి అందించే విధంగా మిల్లర్లపై ఒత్తిడి తీసుకురావాలని సివిల్‌సప్లయి అధికారులను ఆదేశించారు.

పెండింగ్ బకా యిలు జులై మాసం చివరివరకు పూర్తి చేసేవి ధంగా చూడాలని, ఇప్పుడు వచ్చిన ధాన్యాన్ని రాత్రి, పగలు మిల్లింగ్ చేసి సకాలంలో ధాన్యం అప్పగించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసు కోహాలని సూచించారు. సమావేశంలో జిల్లాఅదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, పీడీ డీఆర్డీవో ఉమా దేవి, కో-ఆప రేటివ్ అధికారి బి. రాణి, మార్కెటింగ్ అధికారి స్వరణ్‌సింగ్, సివిల్ సప్లయి అధికారి డీఎం జగన్మోహన్, బాలూనాయక్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా

● మాజీ జెడ్పీ చైర్మన్ సరిత హాజరు

గద్వాల అర్బన్,జూన్ 16 : ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా హాజరు కావాలని మాజీ జెడ్పీ చైర్మన్, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇన్‌చార్జి సరితకు జూబ్లీ హిల్స్ ఏసీపీ అధికారులు, పోలీస్ అధికారు లు సూచించినట్లు సమాచారం. 2023 సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సరిత పోటీ చేసిన విషయం విధితమే.ఈ క్రమంలో గత పాలకులు ఎన్నికల సమయంలో తన ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు అరోపణలు వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ నేప థ్యంలో మంగళవారం ఉదయం 11గంటలకు జూబ్లీ హిల్స్ ఏసీపీ కార్యాలయంలో నిర్వహించే విచారణలో సరిత వాంగ్మూలం ఇవ్వనున్నట్లు తెలి సింది.

పాతవారినే కొనసాగించాలి

గద్వాలటౌన్, జూన్ 16 : ప్రభుత్వ పాఠశాలల్లో గతంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులనే కొన సాగించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంక టస్వామి డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పాతవారినే ఈ విద్యా సంవత్సరం కూడ యథావిధిగా కొనసా గించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో నరసింహ, రఘు, రేణుక, జయమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

ఎస్సైల బదిలీలు

గద్వాల అర్బన్, జూన్ 16 : జోగుళాంబ గద్వాల జిల్లా వీఆర్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై జగదీశ్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా కోడేర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేస్తు ఉన్న తాధికారులు సోమవారం ఉతర్వులు జారీ చేశారు. అలాగే ఆ స్థానంలో విధులు నిర్వ హించే ఎస్సై గోకారి జిల్లాలోని రాజోలి ఎస్సైగా నియమిస్తూ ఉతర్వులు జారీ చేశారు.ఈ క్రమంలో రాజోలి నూతన ఎస్సై గోకారి ఈ రెండు, మూడురోజుల్లో విధుల్లో చేరే అవకాశం ఉందని పోలీసులు వర్గాల సమాచారం.

క్రీడాసామగ్రి పంపిణీ

గట్టు, జూన్ 16 : మండలంలోని 26 పాఠశాలలకు ఎంవీఎఫ్ ఆధ్వర్యంలో క్రీడాసామగ్రిని సోమవారం పంపిణీ చేశారు. జెడ్పీహైస్కూల్‌లో నిర్వ హించిన కార్యక్రమంలో ఎంఈవో నల్లా డ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంవీఎఫ్ సిబ్బందిని ఉపాధ్యాయులు ఎంఈవో అభినందించారు.

షాపూర్‌లో గ్రామసభ

ఖిల్లా ఘణపురం, జూన్ 16 : మండలంలోని షాపూర్ గ్రామంలో సోమవారం గ్రామసభ ప్రత్యేక సమావేశాన్ని నిర్వ హించినట్లు ఎంఈవో జయ శంకర్ తెలిపారు. సమా వేశంలో గ్రామస్తులతో పాటు విద్యార్థులు ఉన్నారు. కార్యక్రమంలో మన్నెంగౌడ్, హెచ్ఎం, పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

అలం పుల్, జనవరి 16 : ఈ నెల 7 వ తేదీన హైదరాబాద్ సిటి సివి ల్ కోర్టు న్యాయవాది పి నారాయణ శైలేష్ సక్షేణాలపై దాడికి పాల్పడి కిడ్నాప్ చేసిన ఘటనను ఖండిస్తు సోమవారం అలంపూరు సివి ల్ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించినట్టు బార్ అసోసియోషన్ అధ్యక్షుడు గువ్వలశ్రీనివాసులు తెలిపారు. రోజురోజుకు న్యాయవాదులపై దుండగుల దాడులు అధికమవుతున్నాయని ప్రభుత్వం కఠిన మైన చట్టాలు అమలు చేయాలన్నారు. కిడ్నాపర్లపై తగు చర్యలు తీసుకుని వారికి వారి కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని కోరారు. విధులు బహిష్కరించిన వారిలో న్యాయవాదులు శ్రీధర్‌రెడ్డి, నారాయ ణరెడ్డి, సురేశ్‌కుమార్, నాగరా జయాదవ్, వెంకట్రాముడు, వెంకటేశ్ ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి

అయిజ, జూన్ 16 : పెండిం గ్‌లో ఉన్న భూసమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప అన్నారు. సోమవారం అయిజ పట్ట ణంలోని సబ్ మార్కెట్‌యార్డులోని రైతు వేదికలో భూభారతి రెవిన్యూ సదస్సు నిర్వ హించారు. కార్యక్రమంలో మార్కెట్‌వైస్ చైర్మన్ కుమార్, తాసిల్దార్ జ్యోతి, ఏవో జనార్దన్ పాల్గొన్నారు.

రైతుభరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

మల్దకల్, జూన్ 16 : రైతుభరోసా పథకానికి కొత్తగా భూమి రిజిస్టే షన్ ఈ నెల 5వ తేదీ వరకు చేసుకొని కొత్తగా పట్టా పాసు బుక్కులు వచ్చిన రైతులందరు దర ఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసా యాధికారి రాజశేఖర్ కోరారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

గద్వాల అర్బన్, జూన్ 16 : ఓ మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన కేటీదొడ్డి మండలంలోని కలకలం సృష్టించింది. స్థానికుల కథనం మేరకు...కేటీదొడ్డి మండలంలోని పాతపాళ్లెం గ్రామంలో అనిత అనే మహిళ తన నివాసంలో విగత జీవిగా పడి ఉండడం కలకలం రేపింది. గ్రామానికి చెందిన అనిత ఉదయం 7 గంటలు అయిన నిద్ర లేయక పోవడంతో స్థానికులు అమెను నిద్ర లేపేందుకు అమె ఇంట్లో తొంగి చూడగా అనిత కింద విగత జీవిగా ఉండడం గమనించారు. విషయం తెలి సిన వెంటనే అనిత కుటుంబ సభ్యులతో పాటు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకొని మహి ళమృతిపై ఆరా తీశారు. మహిళ ఉరివేసుకుందా....లేదా ఉరి వేసి హత్య చేశారా అన్న అనుమానంతో పోలీసు అధికారులు జాగిలాలతో పాటు క్లూస్ టీంతో ఆరా తీశారు.

శిఖం భూమిని..గట్టు రైతుల కబ్జా నుంచి కాపాడండి

భూమిని కబ్జానుంచి కాపాడాలని కలెక్టర్‌కు వినతిని ఇస్తున్న గ్రామస్తులు

● కలెక్టర్‌కు గొర్లఖాన్‌దొడ్డి ప్రజలు, రైతుల వినతి

గట్టు, జూన్ 16 : తమ గ్రామ శివారు సర్వే నెంబర్ 83, 84, 213 సర్వే నెంబర్లలోని 23 ఎకరాల శిఖం భూమిని గట్టు రైతుల కబ్జా నుంచి కాపాడాలని మండలంలోని గొర్లఖాన్‌దొడ్డి గ్రామస్తులు, రైతులు కలెక్టర్ బీఎం సంతోష్‌ను కోరారు. జిల్లా కేంద్రం గద్వాలలోని సమీకృత కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఈ సందర్భంగా వారు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు మాట్లాడుతూ ఈ శిఖం భూమిలో వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్‌ను నిర్మించారన్నారు. అదేవిధంగా ఇందులో తాగునీటి బోర్లు కూడ ఉన్నాయన్నారు. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో రూ.లక్షల వ్యయంతో మిషన్ కాకతీయ చెరువు పునరుద్ధరించారన్నారు. అయితే గట్టుకు చెందిన గుండన్న, పెద్ద మూకన్న, కృష్ణ, చిన్న మూకన్న, వెంక టన్నలు ఈ శిఖం భూమిని కబ్జా చేసుకుని పంటలు సాగుచేస్తున్నారన్నారు. ఈ విషయంలో తగు చర్యలు తీసుకుని శిఖం భూమిని ఆక్రమణను ఆపి గ్రామస్థులు, రైతుల ప్రయోజనాలు కాపాడాలని కలెక్టర్‌ను కోరారు.

ఆధునిక వ్యవసాయంతో లాభసాటిగా ఉండాలి

● ఎమ్మెల్యే మేఘారెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్

వనపర్తి టౌన్, జూన్ 16: రైతులు పంట మార్పిడిపై దృష్టి సారించి ఆధునిక వ్యవ సాయంతో లాభసా టిగా ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా డ్డి సూచించారు. సోమవారం హైదరాబా డ్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవం తోడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల రైతులతో ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించేందుకు ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , వ్యవ సాయ శాఖ అధికారులు, రైతులతో కలిసి నాగవరం రైతువేదికలో హాజరయ్యారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిం డ్‌నాయక్, ఆర్డీవో సుబ్రమణ్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, హార్టికల్చర్ అధికారి విజయ బాస్కర్, రైతులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

రైతు నేస్తం..ప్రారంభోత్సవం

గట్టు, జూన్ 16 : మండలంలో రైతునేస్తం కార్యక్రమాన్ని సోమవారం ప్రారం భించారు. ఇందులో భాగంగా బోయల గుణెం, ఆరగిద్ద రైతువేదికలకు వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కలిగించారు. బోయలగూ డెలో తాసీల్దార్ మదన్ మోహన్ గౌడ్ ఏఈవో భక్తవత్సలం పాల్గొన్నారు

మల్దకల్‌లో..

మల్దకల్, జూన్ 16 : ప్రతి మంగళవారం ప్రభుత్వం మండల కేంద్రంలోని రైతువేదికలలో రైతుల కోసం ప్రత్యేకంగా వ్యవసాయ రంగంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హిచేవారు అధికారులు. కాగా ప్రభుత్వం అదనంగా 1031 రైతువేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వ్యవసాయ రంగంపై అవగాహన కల్పించాలని సంకల్పించిందని మండల వ్యవసాయాధికారి రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి అక్బర్, ఏవో రాజ శేఖర్, మండల హార్టికల్చర్ అధికారి రాజ శేఖర్, మండల విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను భర్తీ చేయాలి

మాట్లాడుతున్న అఖిలపక్షం నాయకులు

గద్వాల, జూన్ 16 : జిల్లాలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల భర్తీ చేయాలని,విద్యార్థులు లేరనే నెపంతో మూసివేస్తున్న ఏకోపాధ్యాయ పాఠశాలలను తిరిగి తెరిపించాలని కోరుతూ సోమవారం అఖిలపక్షం నాయకులు, జిల్లా బాలల హక్కుల పరిరక్షణ వేదిక, తల్లుల కమిటీ నాయకులు కలెక్టర్ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో కేటీదొడ్డి, గట్టు మండలాల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తుందన్నారు. దీంతో విద్యార్థులకు సరైనా విద్యా బోధ జరగక చదువు మధ్యలో నిలిపివేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసు క్లెారు. సమావేశంలో అఖిలపక్షం నాయకులు వెంకట్రాములు, ప్రభాకర్, మోహన్ రావు, వెంకటస్వామి, జయన్న తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు, మహిళలతో గౌరవంగా మెలగాలి

మాట్లాడుతున్న సీనియర్ న్యాయమూర్తి వి.రజిని

వనపర్తి టౌన్, జూన్ 16 : తల్లిదండ్రులు, మహిళలపట్ల గౌరవప్రదంగా మెలగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయ మూర్తి వి.రజిని అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాలి టెక్నిక్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కళాశాల సిబ్బందికి చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. పని ప్రదేశాల్లో మహిళల రక్షణ కోసం ఖచ్చితంగా నలుగురితో కూడిన ఇంటర్నల్ కంప్లెంట్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. నలుగురిలో ఇద్దరు మహిళలు ఉండాలని, ఈ కమిటీలో సంస్థలోని సీనియర్ మహిళ ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా నియమించబడుతారని, ఏ మహిళ అయినా లైంగికంగా వేధిస్తే ఈ కమిటీలో ఫిర్యాదు చేస్తే నిజనిజాలు పరిశీలించి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటుందన్నారు. అదేవిధంగా వరల్డ్ ఎల్డర్ అబ్యూస్ అవేర్నెస్ డే సందర్భంగా జిల్లాన్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని చాముండేశ్వరి మాత నిత్య అన్నదాన వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య, కళాశాల హెచ్ఎం జగన్ , కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేతన్న పొదుపు పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, జూన్ 16 : మర మగ్గాల కార్మికులకు నేతన్న పొదుపు పథకం కింద దరఖాస్తులను ఆహ్వానిస్తుందని చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకుడు పి.గోవిందయ్య సోమవారం ఓ ప్రకటలో తెలిపారు. ప్రభుత్వం మరమగ్గాల కార్మికులకు నేతన్న పొదుపు పథకము (త్రిఫ్ట్ ఫండ్) పునఃప్రారంభం చేసి నూతన మార్గదర్శకాలను విడుదల చేసిందని, పథకం యొక్క గడువు 24నెలలుగా నిర్ణయించినట్లు చెప్పారు. అందుకుగాను మరమగ్గాల కార్మికులు, అనుబంధ కార్మికుల నుంచి దర ఖాస్తులను ఆహ్వానించామన్నారు. దరఖాస్తుదారుడు తమ దరఖాస్తుతో పాటు ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్ కాపీ, ఆర్‌డీ 1, ఆర్‌డీ 2 దరఖాస్తు ఫారములు, 4 పాస్‌పోర్ట్ సైజుఫొటో జతచేసి ఈ నెల 19 లోగా కార్యాలయంలో అందజేయాలన్నారు. మరమగ్గాల కార్మికులు, అనుబంధమైన పనులు చేసేవారు అర్హులని, 18 ఏండ్ల వయసు ఉండాలని, కనీసం 50శాతం ఆదాయం చేనేత వృత్తి ద్వారా పొంది ఉండాలని, మగ్గం జియోటాగ్ నెంబర్‌ను ఉండాలన్నారు. కార్మికులు జాతీయ బ్యాంకులో తన అకౌంట్ కగిలి ఉన్నాడో అదేబ్యాంకులో కార్మికుడు, సహాయ సంచాలకుల పేరు మీద ఉమ్మడిగా రెండు అకౌంట్లు ఆర్‌డీ1, ఆర్‌డీ 2లను తెరవాలని చెప్పారు. ఈ అవకాశాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకుడు పి.గోవిందయ్య తెలిపారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

పోలీస్ ప్రజావాణికి 18 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, జూన్ 16 : జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 18ఫిర్యాదులు అందాయని ఎస్పీ రావుల గిరిధర్ చెప్పారు. జిల్లాలోని నలు మూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఆయన స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. భూ ఫిర్యాదులు 9, పరస్పర గొడవల ఫిర్యాదులు 7, భార్య భర్తల ఫిర్యాదులు 2 మొత్తం 18 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ చెప్పారు.

సత్వర పరిష్కారమే ప్రజావాణి

● గద్వాల ఎస్పీ శ్రీనివాసరావు

ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ తోట శ్రీనివాసరావు

గద్వాల అర్బన్, జూన్ 16 : బాధితులు నిర్భయంగా తమ సమస్యలను పోలీస్ అధికారులకు తెలిపి సమస్యలను పరిష్కరించుకోవాలని ఎస్పీ తోటశ్రీనివాసరావు బాధితులకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాల